


పనులు ప్రారంభిస్తున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో సతీశ్‌రెడ్డి, సమ్మారావు, ఇతర నాయకులు



వెంకటాపూర్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



మంగపేట : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

## ప్రజా ఆశీర్వాద సభ పనులు ప్రారంభం

ములుగు, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ఈ నెల 24న నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ పనులను ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా హెలిప్యాడ్‌తో పాటు బహిరంగ సభా వేదిక వద్ద చేపట్టాల్సిన పనులపై నాయకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం, గత పదేళ్లలో ములుగు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు సీఎం కేసీఆర్ వస్తున్నారని తెలిపారు. లక్ష మంది హాజరయ్యే సభలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలాల ఎన్నికల ఇన్‌చార్జిలు ఏరువ సతీశ్‌రెడ్డి, సాంబారి సమ్మారావు, మెట్టు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ డోలి రమేశ్, నాయకులు రమేశ్‌రెడ్డి, భిక్షపతి, చంద్రమౌళి, పొదెం కృష్ణ ప్రసాద్, వీఎస్ఎన్ రావు, కోగిల మహేశ్, భద్రయ్య, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, సురేశ్, అశోక్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయ కేంద్రాలపై దాడులు

గోవిందరావుపేట, నవంబర్ 19 : మండలంలోని చల్వాయి, బుస్సాపురం గ్రామాల్లోని గుడుంబా విక్రయ కేంద్రాలపై ఆదివారం పస్రా ఎస్సై షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురిపై కేసులు నమోదు చేశారు. ఎస్సై కథనం ప్రకారం చల్వాయికి చెందిన ఎండీ గౌసియా, వీరిళ్ల కృష్ణవేణి, బుస్సాపురంకు చెందిన పోరిక కమలమ్మ, పాయం వెంకటమ్మ ఇండ్లలో తనిఖీ చేయగా ఒక్కొక్కరి వద్ద 10 లీటర్ల చొప్పున గుడుంబా దొరికిందని, వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# కొనసాగుతున్న చేరికల పర్వం

- **బీఆర్‌ఎస్‌లోకి వివిధ పార్టీల నాయకులు**
- **ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి, బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి**

వెంకటాపూర్, నవంబర్ 19 : బీఆర్‌ఎస్‌లో చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రతిరోజూ పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండమల్ల అనిల్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పోచంపల్లి మాట్లాడుతూ నాగజ్యోతి గెలుపు ఖాయమైందని, భారీ మెజార్టీకి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్, పోరిక హర్జినాయక్, పెరుక నర్సింగరావు, పల్లెవేణి రఘుపతి, నాయకులు పాల్గొన్నారు.

**నాగజ్యోతి సమక్షంలో..**

మంగపేట : మండలంలోని బుచ్చంపేటలో రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ చిట్టిమల్ల రజితా సమ్మయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి 49 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మండలంలో ఎక్కడ విన్నా ఎమ్మెల్యే సీతక్క స్థానికంగా ఉండటం లేదని, ఢిల్లీ, కర్ణాటక, హైదరాబాద్‌కు తిరుగుతున్నదని, ఈసారి బీఆర్‌ఎస్‌కే తాము ఓటు వేస్తామని చెబుతూ పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవచేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, కోఆప్షన్ మెంబర్ వలియాబీ, పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు రాజుయాదవ్, చిట్టిమల్ల సమ్మయ్య, బూర్గుల వెంకటమల్లు, సామ మల్లారెడ్డి, నక్కయాకయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు

**కాకులమర్రి సమక్షంలో..**

కన్నాయిగూడెం : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని ఇతర పార్టీల కార్యకర్తలు చేరుతున్నారని జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మినరసింహారావు అన్నారు. ఆయన సమక్షంలో ఆదివారం మండలంలోని సింగారం, పాలాయిగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, గడ్డం నరేందర్, మంచాల లక్ష్మీనారాయణ, ఆకుల నారాయణ, గోస్కుల రాంబాబు, దేపాక రమేశ్, తిప్పనపల్లి సతీశ్, మండలోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.



గోవిందరావుపేట : ఉపాధ్యాయుడిని ఓటు అభ్యర్థిస్తున్న సమ్మారావు



ఏటూరునాగారం : ప్రచారంలో పాల్గొన్న కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు



వెంకటాపూర్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయాలి

- **గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్**
- **నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు**
- **ఊరూరా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం**

గోవిందరావుపేట, నవంబర్ 19 : అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు ఓటు వేయాలని మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు సూచించారు. బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కోరుతూ ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. జిల్లా ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి కోసం రూ. కోట్లు వెచ్చించి జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నేతలు ఓట్లు దండుకోడానికి వస్తున్నారని, వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారని అన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా కృషి చేయాలని నాయకులకు సూచించారు. మరో తొమ్మిది రోజుల పాటు కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు దేవానాయక్, సురేందర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు బాబర్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారంలో..**

ఏటూరునాగారం : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని కోరుతూ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు కోరారు. మండలంలోని రొయ్యూరులో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్ ఆధర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నదన్నారు. ప్రతి ఇంటా లబ్ధిదారులున్నారని, ఇలాంటి ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేదన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నికవుతారని, గ్రామాల్లో సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో నిరుపేదలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే హామీలు, ప్రలోభాలకు లొంగవద్దని కోరారు. ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, ఎంపీటీసీ జాడి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అల్లంల చంటి యాదవ్, నాయకులు కూనూరు మహేశ్, ఆకుదారి గంగాధర్, తాటి కృష్ణ, తాడూరి రఘు, వలిబాబా, ప్రదీప్‌రావు, భాస్కర్, కావిరి అర్జున్, తీగల సమ్మయ్య, అల్లంల బుచ్చయ్య, కూనూరు చిరంజీవి, గజ్జల శ్యామల, బెడిక రమేశ్, దుర్గం లక్ష్మయ్య, డొంగిరి సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్ : మ్యానిఫెస్టోను వివరిస్తున్న కుసుమ రమాదేవి

**నాగజ్యోతిని గెలిపించాలి**

ములుగు రూరల్ : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సతీమణి రమాదేవి అన్నారు. ఆదివారం మండలంలోని కొడిశలకుంట గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే గోసపడుతామని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు గుండెల్లో నిలిచాయన్నారు. నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని ములుగు జిల్లాను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లాలు, నాయకులు ఊర విష్ణువర్ధన్‌రెడ్డి, యాకూబ్, పాలెపు శ్రీను, రేణుకుంట్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలోని వెంకటాపూర్, పాలంపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు మెడబోయిన్ అశోక్, డోలి రజితాశ్రీనివాస్, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, మాజీ మండలాధ్యక్షుడు కూరెళ్ల రామాచారి ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహీర్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, చంటి భద్రయ్య, మెట్టు సురేశ్, రాజేందర్, దగ్గు ప్రభాకర్, గాజుల సుమలత, రహీం పాషా, పుతిలీబాయి, రమేశ్, శ్రీనివాస్, గ్రామ కమిటీల అధ్యక్షులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.